APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : శ్రీ సత్యసాయి / అనంతపురం ఎడిటర్ : సి హరికృష్ణ శనివారం 13, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :17 పేజీలు : 04 వెల: 2-00/-

# అస్సాం నాగాలాండ్ ఒప్పందం



2లో

- చమురు తవ్వకాలకు మార్గం
- ఈశాన్యాభివృద్ధికి ఊతం
- సహకార సమాఖ్యకు నిదర్శనం

న్యూఢిల్లీ, జూన్ 12: కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో కేంద్ర ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం, నాగాలాండ్ ప్రభుత్వం మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందం కుదిరింది. అస్సాం--నాగాలాండ్ సరిహద్దు ప్రాంతాల్లో ఖనిజ చమురు అన్వేషణ,



2లో

## గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక అధికారుల నియామకం

- జిల్లాల వారీగా పర్యవేక్షణ
- గ్రామ పంచాయతీల పనితీరుపై నిఘా
- మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

హైదరాబాద్, జూన్ 11 : తెలంగాణ గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరును మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమిస్తూ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధాన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సమస్యలను

# ఇండిగో విమానానికి బాంబు హెచ్చరిక

- టేకాఫ్‌కు ముందే సమాచారం
- ప్రయాణికుల సురక్షిత తరలింపు
- భద్రతా తనిఖీలు ముమ్మరం

లక్నో, జూన్ 12 : లక్నో నుంచి ఢిల్లీకి బయల్దేరాల్సిన ఇండిగో విమానానికి శుక్రవారం బాంబు బెదిరింపు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమానం టేకాఫ్ కావడానికి కొద్ది నిమిషాల ముందు బెదిరింపు సమాచారం





2వ పేజీలో

# ప్రసార రంగంలో భారీ సంస్కరణలు

- కొత్త నియమావళి విడుదల
- ఒకే గొడుగు కింద సేవలు
- వ్యాపార సౌలభ్యానికి ప్రాధాన్యం

న్యూఢిల్లీ, జూన్ 12 : దేశంలోని టెలివిజన్, రేడియో ప్రసార రంగంలో సమగ్ర సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు వేర్వేరుగా అమలులో ఉన్న అనేక మార్గదర్శకాలను ఒకే నియమావళి కిందకు తీసుకువస్తూ "టెలికమ్యూనికేషన్స్ (టెలివిజన్, రేడియో, అనుబంధ సేవలు) రూల్స్--2026" పేరుతో ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. కొత్త టెలికమ్యూనికేషన్స్ చట్టం--2023కు అనుగుణంగా ఈ మార్పులు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది.



# ప్రజా తీర్పే అంతిమ నిర్ణయం



2లో

- కూటమిపై ప్రజల విశ్వాసం
- అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- హామీల అమలుకు కట్టుబాటు

తిరుపతి, జూన్ 12 : ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ప్రభుత్వ మార్పుకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం" సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రజలు కూటమికి కేవలం అధికారాన్ని మాత్రమే ఇవ్వలేదని, రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను కూడా అప్పగించారని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనే రెండు ప్రధాన లక్ష్యాలతో కూటమి ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలకు ప్రజలు తగిన



2లో

## పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

- నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్
- మూడు జిల్లాలకు ఎల్లో అలెర్ట్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అమరావతి, జూన్ 12 : రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు గంటల్లో పిడుగులు, ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు.

# రెండేళ్ల పాలనపై చంద్రబాబు వివరణ



2వ పేజీలో

- హామీల అమలే లక్ష్యం
- అభివృద్ధి సంక్షేమంపై దృష్టి
- రాష్ట్ర భవిష్యత్తుకు కార్యాచరణ

తిరుపతి, జూన్ 12 : రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి సంపద సృష్టి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆదాయ వనరులు పెరిగితేనే సంక్షేమ కార్యక్రమాలను సమ-ర్థవంతంగా అమలు చేయగలమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

## కూటమి పాలనపై విమర్శలు

- తిరుపతిలో వైసీపీ నిరసన
- మేనిఫెస్టో ప్రతుల దహనం
- ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు

తిరుపతి, జూన్ 12 : "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



## నకిలీ సందేశాలపై అప్రమత్తంగా ఉండాలి



- రైతులకు ఎస్పీ హెచ్చరిక
- మోసగాళ్లపై జాగ్రత్త అవసరం
- అధికారిక వేదికలనే వినియోగించాలి

2లో

కర్నూలు, జూన్ 12 : ఎరువులు, విత్తనాలు, సబ్సిడీల పేరుతో వస్తున్న నకిలీ సందేశాలు, ఫోన్ కాల్స్ పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ పథకాల పేరుతో అమాయకులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని హెచ్చరించారు. ఎలాంటి సమాచారాన్నైనా ధృవీకరించకుండా నమ్మవద్దని సూచించారు.

## తిరుమలలో మంత్రుల దర్శనం

- శ్రీవారిని దర్శించుకున్న మంత్రులు
- వేదపండితుల ఆశీర్వచనాలు స్వీకరణ
- రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక ప్రార్థనలు

2వ పేజీలో



# ప్రజా తీర్పే అంతిమ నిర్ణయం

(మొదటి పేజీ తర్వాత)

జనసేన పార్టీ కేవలం 21 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ అన్ని స్థానాల్లో విజయం సాధించడం ప్రజలు చూపిన విశ్వాసానికి నిదర్శనమని పవన్ కల్యాణ్ చెప్పారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు మరింత బాధ్యతతో పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. గ్రామీణాభివృద్ధికి కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోగలిగామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ఇటీవల విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ ఘటనకు గౌరవ సూచకంగా ఈ నెల 9న జరగాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేసి ప్రస్తుతం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం, ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశా-రు.

# కూటమి పాలనపై విమర్శలు

(మొదటి పేజీ తర్వాత)

భూమన కరుణాకర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తిరుపతిలోని తుడా సర్కిల్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భూమన కరుణాకర్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. మహిళలు, యు-వత, విద్యార్థులు, రైతులు, కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై సరైన దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ప్రజల ఆశలను ప్రభుత్వం వమ్ము చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని నాయకులు తెలిపారు. "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో భూమన కరుణాకర్ రెడ్డితో పాటు భూమన అభినయ్ రెడ్డి, మాజీ మేయర్ డాక్టర్ శిరీష, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# తిరుమలలో మంత్రుల దర్శనం

(మొదటి పేజీ తర్వాత)

తిరుమల, జూన్ 12 : రాష్ట్ర మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, ఎస్. సవిత, వంగలపూడి అనిత తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రులకు దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రత్యేక దర్శనంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు మంత్రులకు వేదాశీర్వచనాలు అందించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆలయ వైభవాన్ని, ఆధ్యాత్మిక విశిష్టతను కొనియాడారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రులు ప్రార్థించారు. ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని, ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రాష్ట్రంలో సంక్షేమం, పురోగతి కొనసాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రులు తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమల అభివృద్ధితో రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో నిలవాలని కోరుకున్నారు. తిరుమల క్షేత్రం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని మంత్రులు పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న కృషిని అభినందించారు.

# రెండేళ్ల పాలనపై చంద్రబాబు వివరణ

(మొదటి పేజీ తర్వాత)

ఇచ్చిన హామీలను నెరవేర్చడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని చంద్రబాబు విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులు, సంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆరోపించారు. 2019 తర్వాత రాష్ట్రంలో విధ్వంసకర పాలన కొనసాగిందని, దాని ప్రభావంతో పరిశ్రమలు, పెట్టుబడులు దూరమ-య్యాయని అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. పారదర్శక పాలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక, మౌలిక సదుపాయాల మద్దతు లభించిందని వెల్లడించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రయోజనాలు ప్రస్తుతం ప్రజలకు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు.

పోలవరం, అమరావతి, విశాఖ ఉక్కు కర్మాగారం, రైల్వే జోన్ వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు అందించిందని చంద్రబాబు తెలిపారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిని అభివృద్ధి కేంద్రాలుగా మార్చి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ రంగంలో కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా, రైతు సంక్షేమ కార్యక్రమాలు, పేదల కోసం చేపడుతున్న పథకాలు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. పీ-4 కార్యక్రమం ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చంద్రబాబు స్పష్టం చేశారు.



# గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక అధికారుల నియామకం

(మొదటి పేజీ తర్వాత)

వెంటనే పరిష్కరించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశంగా పేర్కొంది. మంత్రి ఆదేశాల మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్యా దేవరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ కార్యాలయంలోని సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి రెండు జిల్లాలకు ఒక ప్రత్యేక అధికారి చొప్పున పర్యవేక్షణ నిర్వహించనున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, కేంద్ర ఆర్థిక సంఘం నిధుల వినియోగం, జీవనోపాధి కార్యక్రమాలు, సామాజిక తనిఖీలు వంటి కీలక కార్యక్రమాల అమలును ఈ అధికారులు నేరుగా పర్యవేక్షించనున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోనున్నారు. ప్రతి ప్రత్యేక అధికారి వారానికి కనీసం ఒక రోజు తమకు కేటాయించిన జిల్లాల్లో పర్యటించాల్సి ఉంటుంది. జిల్లా పర్యటన సందర్భంగా కనీసం రెండు గ్రామ పంచాయతీలను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించనున్నారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యాల సాధనలో కింది స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు అందించనున్నారు.

# నకిలీ సందేశాలపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తర్వాత)

ఇటీవలి కాలంలో వ్యవసాయ సబ్సిడీలు, ఉచిత విత్తనాలు, ప్రత్యేక ఆర్థిక సహాయం పేరుతో రైతులకు సందేశాలు పంపుతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ అధికారుల పేర్లు ఉపయోగి-స్తూ ఫోన్ కాల్స్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డులు వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, యాప్‌లు, వెబ్‌సైట్లను ఉపయోగించడం వల్ల ఆర్థిక నష్టాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన సమాచారం కోసం రైతులు కేవలం అధికారిక వేదికలను మాత్రమే వినియోగించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా డి-కృషి మరియు ఏపీఏఐఎంఎస్ వంటి ప్రభుత్వ గుర్తింపు పొందిన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారానే సేవలు పొందాలని పేర్కొన్నారు. అధికారిక వనరుల ద్వారా వచ్చే సమాచారమే నమ్మదగినదని స్పష్టం చేశారు. సైబర్ మోసాలపై అవగాహన పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. ప్రజల ఆస్తులు, సమాచార భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. అప్రమత్తతే సైబర్ మోసాల నుంచి రక్షణకు ప్రధాన ఆయుధమని ఆయన సూచించారు.

# అస్సాం - నాగాలాండ్ ఒప్పందం

(మొదటి పేజీ తర్వాత)

ఉత్పత్తి కార్యకలాపాలను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ చారిత్రాత్మక ఒప్పందం ఈశాన్య భారతదేశంలో ఇంధనం, పెట్టుబడులు, ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలను తెరవనుందని అమిత్ షా పేర్కొన్నారు. అస్సాం, నాగాలాండ్ రాష్ట్రాలతో పాటు మొత్తం ఈశాన్య ప్రాంత అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నాగాలాండ్‌లో ఉన్న విస్తారమైన చమురు, సహజవాయువు, ఖనిజ సంపదలను సమర్థంగా వినియోగించుకోవడానికి ఈ ఒప్పందం దోహదపడనుంది. దీంతో దేశం విదేశీ చమురు, వాయువు దిగుమతులపై ఆధారపడే పరిస్థితి కొంత మేర తగ్గే అవకాశాలు ఉన్నాయని కేంద్రం పేర్కొంది. ఈశాన్య ప్రాంతంలో శాంతి, భద్రత పరిస్థితులు గణనీయంగా మెరుగుపడ్డాయని అమిత్ షా తెలిపారు. గతంతో పోలిస్తే దాదాపు 80 శాతం ప్రాంతం నుంచి ప్రత్యేక సాయుధ బలగాల చట్టం తొలగించబడిందని, భవిష్యత్తులో మొత్తం ఈశాన్య ప్రాంతం ఈ చట్టం పరిధి నుంచి బయటపడే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య ప్రాంత అభివృద్ధిని తన ప్రాధాన్య కార్యక్రమాల్లో ఒకటిగా తీసుకుందని హోంమంత్రి పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో ఈ ప్రాంతం వేగంగా పురోగమిస్తోందని తెలిపారు. అస్సాం, నాగాలాండ్ రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి కుదుర్చుకున్న ఈ ఒప్పందం సహకార సమాఖ్య స్ఫూర్తికి గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్రాలు, కేంద్రం పరస్పర సహకారంతో పనిచేస్తే అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు..

# ఇండిగో విమానానికి బాంబు హెచ్చరిక

(మొదటి పేజీ తర్వాత)

అందడంతో వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానాన్ని నిలిపివేశారు. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా దళాలు విమానం వద్దకు చేరుకుని చర్యలు ప్రారంభించాయి. విమానంలో ఉన్న ప్రయాణికులు, సిబ్బందిని సురక్షితంగా బయటకు దింపి ప్రత్యేక ప్రాంతానికి తరలించారు. అనంతరం విమానాన్ని విమానాశ్రయంలోని దూర ప్రాంతానికి తరలించి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసులు కూడా తనిఖీల్లో పాల్గొన్నారు. భద్రతా నిబంధనల ప్రకారం విమానంలోని ప్రతి భాగాన్ని పరిశీలిస్తూ అనుమానాస్పద వస్తువుల కోసం గాలింపు నిర్వహించారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ ఘటన కారణంగా లక్నో విమానాశ్రయంలో కొంతసేపు విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు విమాన సర్వీసులు ఆలస్యమయ్యే అవకాశం ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు పరిస్థితిని వివరించి అవసరమైన సౌకర్యాలు కల్పించారు. ముందస్తు జాగ్రత్త చర్యగా విమానాశ్రయ ప్రాంగణంలో కూడా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అదనపు భద్రతా బలగాలను మోహరించి ప్రతి ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బాంబు బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు, సమాచారం ఎక్కడి నుంచి వచ్చింది అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రయాణికుల భద్రతే తమ మొదటి ప్రాధాన్యమని విమానాశ్రయ అధికారులు స్పష్టం చేస్తూ, పరిస్థితిని పూర్తిగా అదుపులో ఉంచినట్లు తెలిపారు.

# పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటి పేజీ తర్వాత)

. ఈ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశంతో పాటు ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు, ప్రయాణికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బలహీనంగా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడవద్దని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. పిడుగుల సమయంలో పొలాల్లో పని చేస్తున్న రైతులు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. చెట్ల కింద, విద్యుత్ తీగల సమీపంలో ఆశ్రయం పొందరాదని హెచ్చరిస్తున్నారు. వర్షాల సమయంలో వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని అధికారులు తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. వాతావరణ శాఖ విడుదల చేసే తాజా సమాచారాన్ని గమనిస్తూ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రసార రంగంలో భారీ సంస్కరణలు

(మొదటి పేజీ తర్వాత)

ప్రసార రంగానికి సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న అనేక విధానాలు, మార్గదర్శకాలను ఒకే వ్యవస్థ కిందకు తీసుకురావడం ద్వారా నియంత్రణ ప్రక్రియను మరింత సరళీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ముసాయిదా అమల్లోకి వస్తే శాటిలైట్ టెలివిజన్ ఛానళ్ల అప్లింకింగ్, డౌన్‌లింకింగ్ విధానాలు, డైరెక్ట్ టు హోమ్ సేవలు, హెడ్ ఎండ్ ఇన్ ది స్కై సేవలు, ప్రైవేట్ ఎఫ్‌ఎం రేడియో విస్తరణ విధానాలు, కమ్యూనిటీ రేడియో మార్గదర్శకాలు వంటి పలు సేవలు ఒకే నియమావళి పరిధిలోకి రానున్నాయి. ప్రసార రంగంలో వ్యాపార నిర్వహణను సులభతరం చేయడమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశమని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అనుమతుల జారీ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ రూపంలోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. గతంలో తప్పనిసరిగా అమలులో ఉన్న అనుమతి ఒప్పంద విధానాన్ని కూడా తొలగించాలని నిర్ణయించింది. కొత్త ముసాయిదాలో వివాదాల పరిష్కారానికి ప్రత్యేకంగా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీంతో అనుమతులు, లైసెన్సులకు సంబంధించిన సమస్యలు వేగంగా పరిష్కారవ-వుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రసార రంగంలో పెట్టుబడులు, సేవల విస్తరణకు ఇది దోహదపడుతుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది. ముసాయిదా నియమావళిని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రజల అభిప్రాయాల కోసం అందుబాటులో ఉంచారు. ప్రజలు, ప్రసార సంస్థలు, ఇతర మంత్రిత్వ శాఖలు తమ సూచనలు, అభిప్రాయాలను జులై 27లోగా పంపించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ సూచనలను పరిశీలించిన అనంతరం తుది నియమావళిని ప్రకటించే అవకాశం ఉంది..

# బాలాజీ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

జూన్ 12 శుక్రవారం అనంత సూర్య న్యూస్ : స్థానిక రుద్రంపేట బైపాస్ వద్ద గల బాలాజీ ఫార్మసీ కళాశాలలో ఈ శుక్రవారం ఫార్మా.డి విద్యార్థుల కు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. తిరుపతి నందు గల అమర హాస్పిటల్ లో క్లినికల్ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు ఈ ప్రాంగణ నియామకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అమర హాస్పిటల్ చైర్ పర్సన్ రమాదేవి గౌరినేని పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేసారు. ఈ నియామకాలలో 30 మంది ఫార్మ్.డి విద్యార్థులు పాల్గొనగా, 11 మంది అన్ని రౌండ్లను విజయవంతం గా పూర్తి చేసి నియామక పత్రాలను పొందారు. ఈ సందర్భం గా కళాశాల ఛైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ఫార్మసీ కోర్సు చాలా విలువైనదని ఔషధ వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం లో విద్యార్థులు ఎల్లవేళల సిద్ధంగా ఉండాలని తద్వారా సమాజ సేవ లో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ గారు మాట్లాడుతూ సమాజం లో ఫార్మసిస్ట్ కు చాలా



గౌరవం ఉందని ఫార్మ్ డి విద్యార్థులు క్లినికల్ ఫార్మాసిస్ట్ గా పని చేస్తూ ఔషధ వాడకం పట్ల అవగాహన కలిగించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రదీప్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల లోని సదుపాయాలను మరియు బోధన సిబ్బంది సలహాలను ఉపయోగించుకొని మీ భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రాంగణ నియామకధికారి తిప్పే రుద్ర గారు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం ఆవిర్భావ వేడుకలు!

## వృద్ధుల సమక్షంలో .. భారీ కేక్ కట్ చేసి వైభవంగా ఆవిర్భావ వేడుకలు!

ఆమడగూరు,జూన్ 12, అనంత సూర్య న్యూస్:మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి, కమిటీ సభ్యులు సురేంద్రలు తొలిత జ్యోతి ప్రగల్పన గావించి .అనాథ వృద్ధులు , దాతలు ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అత్యంత వైభవంగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులు, దాతలు, పాత్రికేయులు సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని తమ సంతోషాన్ని వృద్ధుల సమక్షంలో పంచుకున్నారు. ఈ సందర్భంగా



ఏర్పాటుచేసిన ఆవిర్భావ సభను ఉద్దేశించి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం ఆరు సంవత్సరాలు పూర్తిచేసుకుని ఏడు వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించమన్నారు. గత సంవత్సరాలుగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు, పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం చేస్తూ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమానికి దాతలు, పాత్రికేయులు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి తో పాటు, శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమం కమిటీ సభ్యులు, పాత్రికేయులు, దాతలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# “అక్షర యజ్ఞం -- జ్ఞాన ప్రస్థానం-పుస్తకావిష్కరణ మహోత్సవం

కదిరి,జూన్12,అనంత సూర్య న్యూస్:ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసి) లక్ష్యాలకు అనుగుణంగా 15000 వేలకు పైగా ప్రశ్నలతో తరగతి వారీగా ప్రత్యేకంగా చాంద్ బాషా మున్సిపల్ బాబా కాలనీ ఉపాధ్యాయులు రూపొందించిన అభ్యసన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నేడు కదిరి ఎం.ఆర్.సి ప్రాంగణంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి 1 చెన్నకృష్ణ, ఎంఈఓ 2 ఓబుల్ రెడ్డి,యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసులు ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, వరప్రసాద్ రాజు,నాగరాజు, రమణారెడ్డి,



రామకృష్ణారెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, జిల్లా నాయకులు మధుసూదన్, రెడ్డి రాజేశ్,షమీమ్, భార్గవ ,ఫయాజ్,సునీత విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు మైనుద్దీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పుస్తకాల వలన విద్యార్థులలో సృజనాత్మకత అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఎంతో గాను ఉపయోగపడతాయని, అదే విధంగా ప్రభుత్వ బడిని-విద్యార్థులను పటిష్ఠ పరచడానికి ఇది ఒక కరదీపికగా ఉపయోగపడుతుందని, ఈ పుస్తకం ద్వారా విద్యార్థుల యొక్క పూర్వ జ్ఞానాన్ని పరీక్షించి పదును పెట్టడానికి చక్కగా ఉందని, ఉపాధ్యాయులు దీనిని ఆధారంగా చేసుకుని ముందుకు వెళ్లేటట్టుగా ఈ పుస్తక రచన ఉందని, 2025- డీఎస్సీ ద్వారా ఎంపికై కొత్తగా ఉద్యోగములో చేరి వేసవి సెలవులలో ప్రభుత్వ విద్యార్థుల గురించి చక్కగా ఆలోచించి ఈ పుస్తక రచన చేసినందుకు చాంద్ బాషా ని మరియు వారి తండ్రి బాబా ఫక్రుద్దీన్ ను అభినందించి ఆత్మీయ సన్మానం చేశారు

# వెన్నుపోటు పాలనపై ‘అనంతా’గ్రహం

- ‘చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు’పై గళమెత్తిన వైసీపీ శ్రేణులు
- లలిత కళాపరిషత్ వద్ద నల్లబెలూన్లు ఎగురవేసి నిరసన
- టవర్ క్లాక్ వరకు వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల భారీ ర్యాలీ.. మానవహారం
- కూటమి ప్రభుత్వం దిష్టిబొమ్మతో శవయాత్ర

అనంతపురం, జూన్ 12 అనంత సూర్య : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని సీఎం చంద్రబాబు.. గడిచిన రెండేళ్లలో ప్రజలను వెన్నుపోటు పొడిచిన వైనంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమించింది. వైసీపీ అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం నగరంలో వైసీపీ శ్రేణులు కదం తొక్కాయి. ముందుగా చంద్రబాబు మోసాలకు నిరసనగా లలిత కళా పరిషత్ వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి నల్లబెలూన్లు ఎగురవేశారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం వైఫల్యాలతో పాటు డీఎస్సీ నియామకాల్లో అన్యాయానికి గురైన వారికి సంఘీభావంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నగరంలోని టవర్ క్లాక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు.




అక్కడ మానవహారంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. కూటమి ప్రభుత్వం దిష్టిబొమ్మతో శవ-యాత్ర నిర్వహించి ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా కాసేపు పోలీసులు, వైసీపీ నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం రెండేళ్లుగా సీఎం చంద్రబాబు చేసిన మోసాలను అనంత వెంకటరామిరెడ్డి ఎండగట్టారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయన్నారు. రెండేళ్లు గడిచినా హామీల అమలులో మాత్రం విఫలం చెందాయని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్‌లో తొలి సంతకం చేసిన డీఎస్సీని అక్రమాలకు నిలయంగా మార్చాన్నారు. తక్షణం డీఎస్సీ నియామకాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా నిరుద్యోగ యువతకు రూ.3 వేల భృతి.. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. 50 ఏళ్లకే ఇస్తామన్న పింఛన్ ఏమైందని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, పోలీసులతో పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, యువత, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగ వర్గాలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రజాప్రతినిధులే అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నకలీ రిజిస్ట్రేషన్లు, భూదందాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ హామీల అమలు కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, పార్లమెంట్, నియోజకవర్గ పరిశీలకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 26 -27 సం, గాను గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



అగళిజూన్ 12, అనంత సూర్య న్యూస్:: అగళి మండల కేంద్రం నందు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు స్థానిక ఎంపీడీవో గంగాధర్ఆధ్వర్యంలో గ్రామ పట్టణాభివృద్ధి పై 2026-27 సంవత్సరానికి మండలాభివృద్ధికి గ్రామాభివృద్ధికి కావలసిన ప్రణాళికలను తయారుచేసి ప్రభుత్వానికి తెలియజేయడానికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి అధికారులు సచివాలయం సిబ్బంది పంచాయతీ సెక్రటరీలు రెవిన్యూ సెక్రెటరీలు ప్రజాప్రతినిధులు కలిసి తాగునీటి సమస్య సిసి రోడ్లు ఉపాధి హామీ పనులు కాంపౌండ్ వాళ్ళు మరుగుదొడ్లు విద్య వైద్య రంగాలపై వివిధ అంశాలపై 2026- 27 సంవత్సరం గానికి అభివృద్ధి దశలో వెళ్లడానికి ప్రణాళికలను తయారు చేస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ మెంబర్ ఉమేష్ హిందూపురం పార్లమెంట్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ తిప్పేస్వామి సింగల్ అధ్యక్షులు కుమారస్వామి అన్ని పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు హాజరై ప్రణాళిక రూపకల్పన తయారు చేశారు 2026- 27 సంవత్సరానికి ఎలాంటి సమస్యలు రాకుండా ముందుగానే ప్రణాళిక తయారుచేసి వాటిపై అభివృద్ధి దర్శనం పై వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో నూతన బోరుబావి తవ్వి తాగునీటి సమస్య పరిష్కారం



అగళి,జూన్ 12, అనంత సూర్య న్యూస్::రోళ్ళ మండలంలోని ఇందిరమ్మ కాలనీలో దాదాపుగా 50 ఇండ్ల పైగా కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు గతంలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఈ ప్రాంతానికి తాగునీరు సమస్య ఎక్కువగా ఉందని కుటుంబ సభ్యులు తెలియజేయడంతో వెంటనే రొల్ల మండలం కేంద్రానికి ఇందిరమ్మ కాలానికి నూతన బోరు బావిని మంజూరు చేసి గురువారం నాడు బోరుబావి తవ్వడంతో సమృద్ధిగా నీరు పడి తాగునీరు సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి ఎంతో రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మండలం రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆనంద్ బాలకృష్ణ మండల దళిత నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఎంతో రుణపడి ఉంటామని తెలియజేశారు.

# విద్యాభివృద్ధి కి కృషి చేయండి.

## మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

అగళి,జూన్ 12, అనంత సూర్య న్యూస్: అగళి మండల విద్యాభివృద్ధి కి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ఎంఈఓ నాగేంద్ర కు సూచించారు. శుక్రవారం ఎంఈఓ నాగేంద్ర మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఎంఈఓ నాగేంద్ర శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,కన్వీనర్ తిప్పే స్వామి, జీకే ఈరన్న ప్రధాన కార్యదర్శి జయప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు,యాదవ్ మాజీ, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, జూన్ 12 అనంత సూర్య : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెద్దఎత్తున చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కాగా, బెలుగుప్ప మండలం కాలువపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు, ఎన్రోల్మెంట్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో చేరారు, ఆరో తరగతి, ఏడవ, తరగతి వారిగా ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు ఎంతమంది వచ్చారు, తదితర వివరాలు పాఠశాల హెచ్ఎంని అడిగి తెలుసుకున్నారు. ఇందులోభాగంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల అనంతరం ఈరోజు అన్ని పాఠశాలలు తెరుచుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను మరింతమందిని చేర్పించాలని, విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ ఎడ్యుకేషన్ అధికారి లక్ష్మన్న, ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్ సుధామని, మండల డిప్యూటీ తహసీల్దార్, విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటికి ఎమ్మెల్యే పరిటాల సునీత వినతి



- రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి
- తిరుపతిలో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- మంత్రి లోకేష్ తో పాటు పలువురు మంత్రులతో భేటి
- రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వైసీపీకి కనిపించడం లేదంటూ విమర్శలు

అనంతపురం, జూన్ 12 అనంత సూర్య : రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తైన సందర్భంగా రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో తిరుపతిలోని దామినేడులో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటితో పాటు పలువురు మంత్రులతో భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న విద్యుత్ సమస్యలను మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కొత్త సబ్ స్టేషన్లు మంజూరు, పెండింగ్ లో ఉన్న 485 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయడంతో పాటు 1520 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు అనుమతులు ఇవ్వాలని కోరారు. 366 కిలోమీటర్లు మేర ఎల్.టి. కేబుల్, 161 కిలోమీటర్లు కండక్టర్, 4వేల 8వందల కరెంట్ పోల్స్ మంజూరు చేయాలి కోరారు. అలాగే 6మండలాలలో విద్యుత్తు ఏఈ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. 6సెక్షన్లలో మెరుగైన విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడానికి ఒక్కొక్క సెక్షన్ లో 5 నుంచి 6 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామకం కూడా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కారుణ్య నియామకాల గురించి కూడా ప్రస్తావించారు. ఇటు ధర్మవరం నియోజకవర్గంలోని సమస్యలను కూడా పరిటాల శ్రీరామ్ తరుఫున మంత్రికి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని ధర్మవరం రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో దరఖాస్తు చేసుకున్న రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాలపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. వెంటనే వీటన్నింటినీ పరిశీలించాలని.. సీఎండీని ఆదేశించారు. అలాగే సీఎండీ కి కూడా రెండు నియోజకవర్గాల తరుఫున వినతి పత్రాలు అందజేశారు. మరోవైపు రెండేళ్ల నమ్మకం బహిరంగసభలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం వైసీపీ నేతల కళ్లకు కనిపించడం లేదని విమర్శలు చేశారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ తో పాటు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. పెట్టుబడులు కూడా రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్నాయని.. వీటిని జీర్ణించుకోలేకనే వైసీపీ నిరసన కార్యక్రమాలు చేస్తోందన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో కూటమిని గెలిపించారో.. దానిని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# పరిశుభ్రత లోపం వాటిల్లడానికి పంచాయతీ శాఖ నిర్లక్ష్యమా



గార్లదిన్నె,జూన్12,అనంత సూర్య న్యూస్:గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో పరిశుభ్రత లోపం వాటిల్లుందంటూ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కల్లూరు గ్రామం నందు స్టేట్ బ్యాంక్ సమీపంలో నిత్యం జన సంచారం ఉన్నటువంటి రోడ్డు ప్రక్కన ఎంఎస్ ఫంక్షన్ హాల్ ముందర ఉన్నటువంటి మురికి కాలువలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, చెత్తాచెదారం ఎక్కువ మోతాదులో ఉండటంవల్ల పంచాయతీ శాఖ వారు పరిశుభ్రంగా ఉంచడంలో విఫలమయ్యారా అంటూ గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇది పంచాయతీ శాఖ నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన అపరిశుభ్రత అన్న అయోమయ స్థితిలో గ్రామ ప్రజలు ఉండిపోయారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రజలు ఎన్నో రకాల జబ్బులు (విష జ్వరాలు) వల్ల వృద్ధులు, చిన్నారులు, మహిళలు ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నటువంటి విషయాన్ని పంచాయతీ శాఖ అధికారులు గుర్తించలేకపోయారా లేదా మాకెందుకులే అన్నట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారా అన్నదానికి సమాధానం లభించడం లేదు. ప్రస్తుతం గ్రామ ప్రజల్లో అపరిశుభ్రత వాటిల్లిన ప్రాంతం చుట్టుపక్కల వారు ఎవరైనా అనారోగ్యానికి గురై ఎవరినైనా కోల్పోతే కానీ అధికారులు పట్టించుకోరా అన్న ప్రశ్నలు గ్రామ ప్రజల్లో రేకెత్తుతున్నాయి.

# కోడిపల్లికి చేరిన వేరుశనగ కాయులు కాయులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు



అగళి,జూన్ 12,అనంత సూర్య న్యూస్: అగళి మండలంలోని కోడి పల్లి గ్రామపంచాయతీకి విత్తన వేరుశన యలు చేరుకున్నాయి వాటిని ప్రజాప్రతినిధులు రైతన్నలకు సరిపడా నాణ్యతమైన విత్తన వేరుశనగలు వచ్చాయా లేదా అని నాయకులు పరిశీలించారు విత్తన వేరుశనగలు నాణ్యమైనవి అని పరిశీలించి లోడును దింపుకొన్నారు రైతన్నలు ఎలాంటి అధైర్య పడకుండా విత్తన కాయలను రిజిస్ట్రేషన్ చేసుకొని కొనుగోలు చేసుకోవాలని సచివాలయం సిబ్బంది రైతు భరోసా కేంద్ర సిబ్బంది తెలియజేశారు అలానే ప్రజాప్రతినిధులు కూడా తెలియజేశారు రైతన్నలు ప్రతి ఒక్కరు విత్తన వేరుశనగలను రిజిస్ట్రేషన్ చేసుకొని పొందాలని తెలియజేశారు విత్తన వేరుశనగలు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అన్నీ కూడా వర్తిస్తాయని తెలియజేశారు విత్తన వేరుశనగ కావలసినవారు త్వరగా తమ ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్ తీసుకొని నమోదు చేసుకొని ప్రసిద్ధి పొందాలని ఆర్పికే అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లికార్జున జిల్లా వాల్మీకి ఉపాధ్యక్షులు రమేష్ వైస్ ప్రెసిడెంట్ రఘు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు రైతన్నలు పాల్గొన్నారు.

# 10వ రోజు గోటు 175 నియోజక వర్గాల ప్రజా చైతన్య యాత్ర



**మడకశిర నియోజకవర్గం, గుడిబండ,అగళి,రోళ్ల మండలాల యం.ఆర్.ఓ కి మెమోరాండం సమర్పించిన నాయకులు డా.సామ్రాట్ కే.బి.మధు, ఎమ్మార్పీఎస్ శ్రీరాములు ఆర్ఎంఎస్**

అగళి,జూన్ 12,అనంత సూర్య న్యూస్:రైతు మహాజన సమితి మరియు బిసి నవచైతన్య వేదిక సంయు క్తంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర పర్యటనలో భాగంగా 12/06/2026 శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గం, గుడిబండ,అగళి,రోళ్ల మండలాలలోని అగళి ఎమ్మార్వో ఆఫీస్ కు సరైన రోడ్లు లేక ప్రజలు మరియు ఆఫీస్ సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు యస్సి,ఎస్టీ,బిసి నిధులతో ఆయా కాలనీలాల్లో మౌలిక వసతులపై అధికారులు సక్రమంగా సర్వేచేసి వ్యక్తిగత బాత్రూంలు నిర్మించి రోడ్లు కాలువలు కాలనీలలో నిర్మించాలని పత్రికా ముకంగా రైతు మహాజన సమితి జాతీయ అధ్యక్షులు సి.శ్రీరాములు గారు తెలిపారు. శుక్రవారం 12/6/2026 న శ్రీ సత్య సాయి జిల్లాలోని గుడిబండ, రోళ్ల,అగళి మండలం లో వివిధ గ్రామాలను పర్యటించి ఈ గ్రామాలకు వెళ్లే రోడ్లు దుస్థితి అధ్వానంగా ఉన్నదని అదే విదంగా రహదారులను కొన్నిరోడ్డు మరమ్మాతులకు నోచుకోలేదని ప్రజలు ఎవరిని గెలిపించిన ప్రయోజనం లేదని ఆర్ఎం ఎస్ నాయకుల ముందు తమయొక్క బాధను వ్యక్తం చేసారని ప్రజా చైతన్య యాత్ర ద్వారా గుర్తించామని గుడిబండ, రోళ్ల అగళి మండలాల తహసీల్దార్స్ కి మెమోరాండం అందజేసారు ఈ కార్యక్రమంలో రైతు మహాజన సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీరాములు, రైతు మహాజన సమితి, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా.సామ్రాట్ కే.బి. మధు,ఆర్.యం.యస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరాముడు సి.ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈరక్యాతాప్ప, ప్రెస్ లోకేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బి. హెచ్ నాగరాజు, ఎం వై ఎస్ మండల అధ్యక్షులు ఓబుళరాజ్, ఎల్ఐసి తిమ్మప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు రాయుడు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పఠన సామాగ్రి వితరణ



అనంతపురం, జూన్ 12 అనంత సూర్య : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు పఠన సామాగ్రిని అందించారు. నగరంలోని ఆదర్శనగర్ శివారు ప్రాంతంలో ఉన్న విద్యార్థులు 6 మంది 10వ తరగతిలో ఉత్తమ మార్కులు కనబరిచారు. వీరి 6 మంది కుటుంబాలకు నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టు ఆధ్వర్యంలో 31 రకాల నిత్యవసర వస్తువులతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే పఠన సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. విద్యార్థులకు సహకారం అందించటానికి ట్రస్ట్ సభ్యులు హుబ్లీ ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ లో డీజీఎం గా పనిచేస్తున్న ఆర్. శ్రీనివాసులు, శ్రీ లక్ష్మీ దంపతుల కుమారుడు కళ్యాణ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారం అందించినట్లు తెలిపారు. పేదరికంలో ఉన్నప్పటికీ విద్యలో అత్యధిక మార్కులు సాధిస్తూ విద్యలో రాణిస్తున్న విద్యార్థులకు వీలున్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో సహాయం చేయాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరింత మంది విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405